నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


శుక్రవారం । 7 । జూన్ । 2024 । పేజీలు : 10


## నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు దోపిడి...

### మహిళల మెడల్లోంచి బంగారు ఆభరణాలు చోరీ




2 లో



అవకాశం ఇవ్వాలంటున్న ఉద్యోగ సంఘాలు

బదిలీల కోసం ఎదురు చూస్తున్న అధికారులు

# ఇక బదిలీలు...

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 06, మేజర్ న్యూస్: అధికారుల బదిలీ లకు రంగం సిద్ధమవుతుంది. ప్రభుత్వం సంసిద్ధంగా ఉండడంతో అధికారుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ వచ్చి నట్లయిందని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. దీంతో ఎన్నికల బదిలీల్లో సొంత జిల్లా నుండి ఇతర జిల్లాలకు వెళ్లిన వారంతా తిరిగి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దూర ప్రాంతాలకు వెళ్లిన అధికారులను వారిని తిరిగి కోరుకున్న చోటుకు పంపేందుకు అవకాశం ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు సైతం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. అయితే లోక్ సభ ఎన్ని కల నిర్వహణ నేపథ్యంలో అధికారుల బదిలీ జరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో అధికారులకు స్థాన చలనం తప్పని సరిగా మారింది. అయితే ఎన్నికలు పూర్తి కావడం రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సంసిద్ధంగా ఉండడంతో అధికారుల బదిలీ లకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లయింది. లోక్ సభ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4న ప్రకటించారు. దీంతో ఒక్కో శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. సొంత జిల్లాలు, కుటుంబాలకు దూరంగా ఉంటూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారులంతా బదిలీ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సంసిద్ధంగా ఉండడంతో మిగతా 2లో..

## ఏసు మృతి మా బాధ్యత కాదు పోలీసులదే




2 లో



## కేసముద్రం మున్సిపాలిటీ వద్దు

ప్రజలపై పన్నులు భారం తప్ప ప్రయోజనం లేదు

ఉపాధి పనులు కోల్పోతాం

డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీల్లో ఇబ్బందులు పడుతున్న జనం

4 లో

## నేడు జిల్లాలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

అన్నారం, లక్ష్మీ బ్యారేజ్ పరిశీలన పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

2 లో



# ఇక బదిలీలు...

మొదటి పేజీ తరువాయి..

తమ పాత స్థానా లకు లేకుంటే తాము కోరుకున్న చోటుకు వెళ్లేందుకు ప్రయత్నాలపై దృష్టి పెట్టారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల బదిలీల్లో సొంత జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన వారంతా తిరిగి వచ్చేందుకు అవకాశాలు వెతుక్కుంటున్నారు. లోక్ సభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది అధికారులు బదిలీపై వచ్చిన వారే ఉన్నారు. ఈ క్రమంలో పాలన సజావుగా సాగాలంటే దూర ప్రాం తాల వారిని తిరిగి కోరుకున్న చోటుకు పంపేందుకు అవకాశం ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు సైతం విజ్ఞప్తి చేశాయి. ముఖ్యంగా ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెవెన్యూ, పోలీస్, వైద్యం, పంచా యతీ, సాగునీటి, వ్యవసాయ, పౌర సరఫరాల తదితర శాఖ లో పని చేస్తున్న అధికారులకు బదిలీలు ఉండనున్నాయనే వ్యాఖ్యలు అధికారులే వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్ శాఖలు ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారు. రెవెన్యూ , పోలీస్ శాఖలో పూర్తిగా బదిలీ లు జరిగే అవకాశం ఉందని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, రిటర్నింగ్ ఆఫీసర్లు, డిటీ, తహ శీల్దార్లు, ఆర్డిఓ , స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఎన్నికల విధుల్లో క్రియ శీలకంగా వ్యవహరించారు. పోలీస్ శాఖ లో పని చేస్తున్న ఎస్సై, సీఐ, ఏసిపి వరకు ఎన్నికల సమయంలో చాలా మంది బదిలీ పై వచ్చారు. అదే సమయంలో జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులు ఇతర జిల్లా లకు వెళ్లారు. వివిధ జిల్లాల పని చేస్తున్న అధికారులు బదిలీ పై వచ్చారు. లోక్ సభ ఎన్నికలు ముగియడం అధికారులు తిరిగి తమ స్థానాల కోసం దృష్టి సారించి అందుకు ముమ్మరంగా ప్రయ త్నాలు ప్రారంభిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి . ఇక పైరవీల ప్రభావంతో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ దక్కుతుందోనని కొం దరు టెన్షన్ పడుతున్నారు. అయితే పోలీస్ శాఖ లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో స్థానిక ఎమ్మెల్యేల సిఫారసు లేఖ లకు ప్రాధాన్యత ఇవ్వ డంతో కొందరికి పోస్టులు దక్కాయి. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ లోనూ ఇదే సిఫారసుల పద్ధతి కొనసాగుతుండడంతో ప్రయత్నాలు జరుగు తున్నాయి. అదేవిధంగా యూనిఫాం సర్వీస్‌లో ఉన్న అధికారులు సైతం మంచి పోస్టింగ్ కోసం పైరవీలు చేసుకునే అవకాశాలు ఉన్నా యనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి .

## ఏసు మృతి మా బాధ్యత కాదు పోలీసులదే

వాజేడు జూన్ 6 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఇటీవలే కొంగాల ఎర్రగుట్ట పై బాంబు పేలి ఇల్లందుల ఏసు మరణించిన విషయం తెలిసిందే ఇల్లందుల ఏసు కుటుంబానికి మావోయిస్టు పార్టీ సానుభూతి తెలిపుతూ మావోయిస్టు పార్టీ వాజేడు వెంకటాపురం ఏరియా కార్యదర్శి శాంత పేరున లేఖను మావోయిస్టు విడుదల చేసింది. వేటగాళ్ల ముసుగులో ఇన్ ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేస్తూ వారి ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటున్నారని వారికి ఫోన్లు అందజేసి వారి ఆర్థికపరంగా సహకారం చేస్తూ మావోయిస్టు పార్టీని దెబ్బ కొట్టాలని ఉద్దేశంతో పోలీసులు చేస్తున్నారని వేటగాళ్ల రూపంలో వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చతిస్గఢ్ లోని మావోయిస్టు అమరులయ్యారని పేర్కొన్నారు. ప్రజలు తిరిగే ప్రదేశంలో ఎటువంటి ట్రాపులు పెట్టడం లేదని ఎత్తైన ప్రదేశంలో ఎవరు తిరగని ప్రదేశంలో మాత్రమే ఉంచామని , జగన్నాథపురం ఇల్లందుల ఏసు కూడా పోలీసులు పంపిన ఇన్ ఫార్మర్ అని దీనికి బాధ్యత పోలీసుల వహించాలని మావోయిస్టు కార్యదర్శి పేరుట లేఖను విడుదల చేశారు.

## నేడు జిల్లాలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 06 మేజర్ న్యూస్: జిల్లాలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. ఉదయం 11:40 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి బయలుదేరి హెలికాప్టర్ లో 12:30 గంటలకు పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల బ్యారేజ్ కు చేరుకుని, సుందిళ్ళ బ్యారేజి పరిశీలన అనంతరం సుందిళ్ళ నుండి 1 గంటకు బయలుదేరి 01:15కి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం బ్యారేజ్ కు చేరుకుంటారు. 01:15 నుండి 01:45 వరకు అన్నారం బ్యారేజ్ ని పరిశీలిస్తారు. అనంతరం 01: 45కి అన్నారం బ్యారేజి నుండి బయలుదేరి 2 గంటలకు మేడిగడ్డకు చేరుకుని భోజనం అనంతరం 3 గంటల నుండి 4 గంటల వరకు మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ లో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలిస్తారు. పనులను పరిశీలించడంతోపాటు ప్రస్తుతం కొనసాగుతున్న పనులపై అధికారులతో సమీక్షించనున్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి


**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు**

**విత్తనాలు అందుబాటులో ఉంచాలి**

**నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు**

**రైతులు లైసెన్సుడ్ డీలర్ల వద్ద నుంచి రశీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయాలి**




హనుమకొండ సూర్య ప్రతినిధి జూన్ 6, మేజర్ న్యూస్: జూన్ 9న జరుగ నున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , డి.ఆర్.డి.ఎ. పి.డి నగా పద్మజ , డి.ఈ.ఓ అబ్దుల్ హై, వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు రవీంద్ర సింగ్ ,తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ₹రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తి స్థాయిలో మూసివేయాలని సీ.ఎస్ సూచించారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధి కారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికా రులకు అందజేయాలనిఆదేశించారు. వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో, ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని అన్నారు. సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతు లయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజులలో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని , ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటినీ సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితి గతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయక బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్ మాట్లాడుతూ విత్తన విక్రయ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడినట్లు తెలిపారు. వారు ఒకే కంపనీ విత్తనాలు అడుగుతున్నారు వారికి మేము అవగాహన కల్పించి వేరే కంపనీ విత్తనాలు కొనుగోలు చెయ్యాలని సూచించాము , జిల్లా లో 356 విక్రయ కేంద్రాల ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా లో అమ్మక కేంద్రాల తనిఖీ చేయుటకు ఏర్పాటు చేసిన టీములు అన్ని అమ్మక కేంద్రాల తనిఖీ పూర్తి చేస్తారని తెలిపారు. అమ్మక కేంద్రాల లోనీ రిజిస్టర్ లను తనిఖీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు దోపిడి

స్టేషన్ ఘనపూర్,జూన్ 6,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని నస్కల్-పెండియాల్ రైల్వే స్టేషన్ల మధ్య నర్సాపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలును దొంగల ముఠా దోపిడీ చేసిన సంఘటన బుధవారం రాత్రి 3.00 గంటల ప్రాంతంలో జరిగింది. కాజీపేట రైల్వే జిఆర్పీఎఫ్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

నాగర్ సోల్ నుంచి నర్సాపూర్ వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు జనగామ జిల్లా చిల్పూర్ మండలం నస్కల్-పెండియాల్ రైల్వే స్టేషన్ల మధ్యకు చేరుకుంది.అక్కడ రైల్వే లైన్ రిపేరు పనులు జరుతుండడంతో రైలు స్పీడ్ తగ్గించి నెమ్మదిగా వెళుతోంది.ఇదే అదనుగా భావించి అక్కడే మాటు వేసిన దొంగల ముఠా రైలు రిజర్వేషన్ బోగీలల్లో కిటికీలు తెరిచి ఆదమరిచి నిద్రిస్తున్న మహిళల మెడల్లోంచి బం గారు ఆభరణాలు లాక్కొని పరారయ్యారు.ఈ దోపిడిలోఎక్కువ మంది మహి ళలకు చెందిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు సమాచారం. అర్ధరాత్రి తర్వాత దోపిడీ దొంగలు చేసిన బీభత్సానికి నిద్రలోనుంచి మేల్కొన్న మహిళా ప్రయాణికులు భయంతో కేకలు వేశారు.సమాచారం అందుకున్న కాజీపేట జిఆర్పీఎఫ్ రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. ఈ విషయమై రైల్వే జిఆర్పీఎఫ్ పోలీసులను వివరణ కోరగా నెమ్మదిగా వెళ్తున్న నర్సాపూర్ ఎక్స్ప్రెస్ రైలు బోగీల్లో కిటికీల వద్ద నిద్రిస్తున్న మహిళల మెడలోంచి దొంగలు ముఠా బంగారు ఆభరణాలు చోరీ చేయడం జరిగిందని ఈ ఘటనపై పూర్తి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. చోరిపై విజయవాడకు చెందిన ఒక మహిళ ప్రయాణికురాలు తన 12 గ్రాముల బంగారు గొలుసు దొంగలు లాక్కొని పోయారని జీఆర్పీ ఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి




నెక్కొండ,జూన్ 06 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వాములై ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం ద్వారా సర్కారు పాఠశాలలను పరిపుష్టం చేయాలని ప్రధానోపాధ్యాయులు కొండపర్తి రవీందర్ కోరారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీని ప్రధానోపాధ్యాయులు రవీందర్ ప్రారంభించి మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో అడ్మిషన్ లు పెంచేందుకు సహకరించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు సాగాయని, విద్యార్థులకు అదునాతన సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు తల్లిదం డ్రులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత



,యాకయ్య, భూలక్ష్మి, శ్యాంసుందర్ ,గోపాల్ రావు ,శ్రీనివాస చారి ,నరేందర్, అంగన్వాడి టీచర్లు మహేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి



నెల్లికుదురు జూన్ 6 మేజర్ న్యూస్(సూర్య): నాణ్యమైన విద్య అందుతున్న ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు.గురువారం మండలంలోని భగ్న తండాలో ప్రభుత్వ

## మనఊరు మనబడికార్యక్రమానికి అనూహ్య స్పందన

## ప్రధానోపాధ్యాయులు యుగేందర్

బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా ఆచార్య జయశంకర్ బడిబాటలో భాగంగా మన ఊరు మన బడి మండల ప్రజా పరిషత్ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు గాఆంగ్ల విద్యా బోధన,మధ్యాహ్నం భోజనం,పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులుసకల సౌకర్యాలతో అందుబాటులోప్రతి ఒక్కరికి అందుతుందని అన్నారు .విద్యార్థుల తల్లిదండ్రులుప్రైవేటు పాఠశాలలను చూసి మోసపోకుండా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలాపిల్లలను ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి,అంగన్వాడి టీచర్ పద్మతదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

## వైద్యులు సమయపాలన పాటించాలి

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ కాజీపేట వెంకటరమణ

గీసుగొండ జూన్6 మేజర్ న్యూస్ (సూర్య) మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు.వైద్యాధికారి అర్చనను ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.రాబోవు వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వైద్య సిబ్బంది సమయపాలన పా టించాలని,ఆరోగ్య కార్యక్రమాలను ఎల్లప్పుడు ప్రజలకు వివరిం చాలని, రోగులకు



సేవలు అందిచాలని ఆదేశించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



గీసుగొండ జూన్6 (సూర్య): మండలంలోని ఎలుకుర్తి (హవేలీ)కి చెందినకొత్తకొండ కుమార్,గంగాదరి నర్సమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్నకాంగ్రెస్ నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా మృతుల కుటుంబసభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,మాదాసి రాంబాబు,కందికొండ రాజ్ కుమార్ ,బొడిగెశోభన్ ,సాంబరెడ్డి, ఇంద్రసేనారెడ్డి,శ్యాం,జైపాల్ రెడ్డి,శంకర్ ,శ్రీను, మోహన్ శర్మ, తిరుపతి,కర్ణాసాగర్ తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగాబలరాం నాయక్ జన్మదిన వేడుకలు



నెల్లికుదురు జూన్ 6 మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లుతోకలిసి ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ బలరాం నాయక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో అత్యుత్తమ పదవులు అధిరోహించాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,మాజీ ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్ ,ప్రవీణ్,మండల నాయకులు నరేష్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండిమౌలానా,సతీష్, మల్లేష్, వరిపెల్లిఉప్పలయ్య,గుండ్లపల్లి యాకయ్య, తోటయాకయ్య,లింగమూర్తి,మంగీలాల్,బిచ్చ నాయక్ ,సోమయ్య, భూతరాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమం




కురవి జూన్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం జెడ్పీ హెచ్ ఎస్ మోదుగుల గూడెం ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ సత్యనారాయణ చారి, ఆదర్శ కమిటీ చైర్మన్ కొత్త శారద అధ్వర్యంలో గ్రామంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ కమిటి సభ్యులు కలిసి ర్యాలీ గా గ్రామంలో వీధివీధినా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికే ఉన్నతావకాశాలు ఉంటాయని, ప్రైవేట్ పాఠశాలలకు పంప కుండా గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఎపి ఎండి సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బుల్లా, కందిపాటి రేణుక ఉపాధ్యాయులు శ్రీరాములు, లత, దీపిక, ఇందిర, రజిత, వీరన్న, కిషన్, కాశీనాథ్, గౌస్, జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మున్సిపాలిటీ వద్దు



**ప్రజలపై పన్నులు భారం తప్ప ప్రయోజనం లేదు**

**ఉపాధి పనులు కోల్పోతాం**

**డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీల్లో ఇబ్బందులు పడుతున్న జనం**

**తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న ఆధ్వర్యంలో ఉపాధి కూలీల డిమాండ్**

కేసముద్రం,జూన్ 6 ,మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చవద్దని తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న డిమాండ్ చేశారు. కేసముద్రంలో గురువారం ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వాచ్ డాకు వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న మాట్లాడుతూ కేసముద్రాన్ని మున్సిపాలిటీ చేయడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ లేదని అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించకుండా కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం కేసముద్రాన్ని మున్సిపాలిటీ చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. మున్సిపాలిటీ చేయడం ద్వారా వందల మంది కూలీలకు ఉపాధి హామీ పథకం దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇప్పుడున్న ఇంటి పనులు పది రెట్లు పెంచి వసూలు చేస్తారని అన్నారు. జిల్లాలో ఇప్పటికే డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీలు నిధులు లేక కొట్టుమిట్టా డుతున్నాయని అన్నారు. ఇప్పటికే ఆయా మున్సిపా లిటీ కూడా రద్దు చేయాలని అక్కడి ప్రజలు కోరుతు న్నారనే విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీ చేయడం వల్ల ఇంటి నిర్మాణ అనుమతులకు ఇబ్బందులు ఏర్పడతా యని తెలిపారు. ఈ మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి మునిసిపాలిటీపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగం వెంకటేశ్వర్లు, బాణాల రఘు, హరిదాసు వేణుగోపాల్, శ్రీనివాస్, తడువాయి ఐలయ్య, బేతు సుధాకర్, చంద్రమ్మ, ఎల్లమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచాలి




## ఘనంగా బడిబాట కార్యక్రమం

చిట్యాల, జూన్ 6 మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లని జెడ్పిటిసి గొర్రె సాగర్ ఎంఈఓ కోడెపాక రఘుపతిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బడిబాట అమలు ప్రణాళిక సన్నాహక సమా వేశాన్ని ఎంఈఓ కొడెపాక రఘుపతి, నైన్ పాక గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఊర్మిళ, నవాబుపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కుసునపు కిరణ్ కుమార్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు అంగన్ వాడి ఆశా వర్కర్లు తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బడి బాట ఉద్దేశం అమలు ప్రణాళిక గురించి స్థానిక జెడ్పిటిసి గొర్రె సాగర్, ఎంఈఓ కోడెపాక రఘుపతి, కుసునపు కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అంగన్ వాడి, మహిళా సమాఖ్య సంఘాలు, యువజన సంఘాలను భాగ స్వామ్యం చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరం కల్పన, నవత, శ్యామల, ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, తిరుపతి రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ నేపాలి వేణు సింగ్, మహిళా సమైక్య వివోలు చందర్, అంగన్ వాడి టీచర్ భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు పల్లవి, ప్రణీత, భాస్కర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.






## ఇనుగుర్తి మండలంలో ఘనంగా బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

ఇనుగుర్తి, జూన్ 6, మేజర్ న్యూస్ (సూర్య) : ఇనుగుర్తి మండల కేంద్రంలో రెండవసారి పార్లమెంట్ కు ఎన్నికైన పోరికా బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు కూర్లెల్లి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి లు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కూరెల్లి సతీష్ మీడియాతో మాట్లాడుతూ మా ప్రియతమ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కు ముందుగానే తన పుట్టినరోజు కానుకగా మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ విజయాన్ని చేకూర్చారని ఈ సందర్భంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు దేవులపల్లి వెంకన్న, చిన్నాల కట్టయ్య, కొట్టం మహేందర్, గుజ్జునూరి బాబురావు, అజయ్, చరణ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బలరాం నాయక్ జన్మదిన వేడుకలు



కేసముద్రం, జూన్ 6 ,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ 59వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి బర్త్ డే కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మాట్లాడుతూ..బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.బలరాం నాయక్ భవిష్యత్తు లో మరిన్ని పదవులు చేపట్టి, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, చిదురాల వసంతరావు,వోలం రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజ వర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎండీ అయుబ్ ఖాన్, వెలిశాల కమల్, ముజ్జ షేక్, ఎండీ నవాజ్ అహ్మద్, ఎండీ రషీద్ ఖాన్,ఎండీ తాజోద్దీన్, బాలు,పరకల కుమార్, బధ్య,బాల్ మోహాన్,సక్రు, నరసింహా రెడ్డి, తండ వెంకటేశ్వర్లు,కణుకుల రాంబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు పాలేపల్లి వెంకట్ రెడ్డి, కొండ సురేష్, రాజులపాటి మల్లయ్య, బనిషెట్టి వెంకటేష్, కాటన్ రామ్ రెడ్డి,అయిత సారయ్య,ఎండీ నూరోదిన్, యూత్ కాంగ్రెస్ నాయకు లు తోట అఖిల్, సముద్రాల మహేష్,రాజేందర్, తరుణ్,అభి, గోవర్ధన్, నిఖిల్, మహేష్, శ్రీకాంత్ తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



కేసముద్రం,జూన్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ కు చెందిన సీనియర్ నాయకులు వేములపల్లి సత్తిరెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తో పాటు ఆయన సోదరుడు వద్దిరాజు కిషన్ మృతుడు సత్తిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, రైతు నాయకుడు సంకెపెల్లి శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ సట్ల నరసయ్య, సతీష్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ




## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, టౌన్, జూన్ 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడు తో కలిసి విత్తన దుకాణం కిసాన్ అగ్రిమాల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో బాగంగా విత్తన దుకాణంలో వున్న పత్తి, మిర్చి, వరి మొక్కజొన్న విత్తనాల స్టాక్ వివరాలు స్వయంగా పరిశీలించి. ధరల పట్టిక ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్, రోజు వారిగా జరిగిన అమ్మకం మరియు రైతుల వివరాలు, రైతు వారిగా అమ్మిన విత్తన రిజస్టర్ లను 'పరిశీలించారు. దుకాణంలో అనుమతిలేని విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మే విధంగా చూడాలని తెలిపారు. ప్రతిరోజు వచ్చిన సరుకు వివరాలు, రైతులకు అమ్మిన విత్తనాల వివరాలు, ముగింపు స్టాక్ -వివరాలు రికార్డులో వ్రాయాలని, లూస్ విత్తనాలు అమ్మినా, పిడి యాక్ట్ కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో డివిజను మరియు మండలాల వారిగా టాస్క్ ఫోర్స్ టీములు ( పోలీస్, రెవెన్యూ



మరియు వ్యవసాయశాఖ) అధికారులతో ఏర్పాటు చేసామని,ఈ టాస్క్ ఫోర్స్ టీంలు ప్రతి రోజు విత్తన దుకాణాలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకొని ప్రతిరోజు రిపోర్ట్-సబ్మిట్ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు .

# ఇనుగుర్తిలో బడిబాట కార్యక్రమం మొదలైంది




ఇనుగుర్తి, జూన్ 6, మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 6 నుంచి 19 వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేసింది. ఇందులో భాగంగా ఇనుగుర్తి మండలం కేంద్రంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుల బృందం ఇనుగుర్తిలో బడిబాట కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల బృందం గ్రామంలోని ప్రతి వీధి వీధికి తిరిగి ఆరవ తరగతి నుండి పదవ తరగతిలో చేరే విద్యార్థిని విద్యార్థులను కలిసి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం మొదలగు సంక్షేమ పథకాల గురించి బడిబాటలో విస్తృత ప్రచారం చేసి, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యచరణ చేస్తున్నామని, అంతేకాక ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయులు కొన్ని లక్షల మందితో పోటీ పరీక్షల్లో నెగ్గి ఉపాధ్యాయ వృత్తిని సంపాదించారని అన్ని రకాల అర్హతలు మరియు అనుభవజ్ఞులైన వారు ఉన్నారని ఇలాంటి ఉపాధ్యాయులు పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం మంచిదని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. మొదటి రోజే పదిమంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రూపా రాణి, పి.ఈ.టి కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు ఏ.యాకయ్య, సమ్మిరెడ్డి, ప్రవీణ్ కుమార్, కిషన్, దేవేందర్, కే.యాకయ్య, శిరీష, నారాయణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ ఎంపిని కలిసిన సొసైటీ చైర్మన్

కురవి జూన్ 6 మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా వరంగల్ ఎంపిగా గెలుపొందిన కడియం కావ్యను, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను గుండ్రాతి మడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి గురువారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుండి వరంగల్‌లో బడిబాట



వరంగల్ జూన్6 (సూర్య ): వరంగల్ జిల్లాలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం నుంచి ప్రారంభించాలని విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 19 వరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాలల్లో చేర్పించనున్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం, మధ్యాహ్న భోజన వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని వరంగల్ డీఈవో వాసంతి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



చిట్యాల, జూన్ 6 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బుర్ర వెంకటలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు పరామర్శించారు. ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావుతో మహిళ విభాగంలో సీనియర్ నాయకురాలుగా పని చేసిన బుర్ర వెంకటలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలకల రాయకమురు, ఓరం సమ్మయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, అల్లకొండ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎండి రాజ్ మహమ్మద్, మన్నెం శ్రీనివాసరావు, గుర్రపు తిరుపతి, అల్లం రాజు, బుర్ర మల్లేష్, ఆరేపల్లి నరసింహారావు, గంగాధర రవి, శనిగరం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# పోరిక బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు



మహబూబాబాద్, రూరల్, జూన్ 6,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం రోజున స్థానిక పత్తిపాక రోడ్డులోని సాయిబాబా మందిరంలో లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిచిన సందర్భంగా మరియు గురువారం రోజున వారి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అరుణ్ ఆధ్వర్యంలో 34వ వార్డు కాంగ్రెస్ నాయకులు అభిమానులు అందరూ సాయిబాబా మందిరంలో గెలిచిన సందర్భంగా మొక్కులు చెల్లించి అలాగే పుట్టినరోజు పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అర్చన చేయించినారు బలరాం నాయక్ అష్ట ఐశ్వర్యం నిండు నూరేళ్లు జీవించి ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో భువనగిరి వేణుగోపాల్ సోమ శ్రీనివాస్ జంగాల శ్రీనివాస్ రంగా నరసింహారావు గూగులోత్ వెంకట్ సాంబయ్య మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

### డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోత్ భద్రయ్య



చెన్నారావుపేట జూన్ 6 (సూర్య మేజర్ న్యూస్): ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోత్ భద్రయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవులలోనే బదిలీ పదోన్నతులు పూర్తి చేయాలన్నారు. పెండింగ్ డిఏను వెంటనే మంజూరు చేయాలని పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఉపఎన్నిక ముగిసినందున ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదని ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలన్ని తొలగిపోయినందున గత అక్టోబర్‌లో అర్థాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పునఃప్రారంభించాలన్నారు. గత అక్టోబర్ లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్స్ అందరిని రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపించాలని బదిలీలు, పదోన్నతులను కూడా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని డిటిఎఫ్ పక్షాన కోరుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి యాకయ్య, డిటిఎఫ్ నాయకులు ఉమాశంకర్, కొమురయ్య, రవి, కట్టస్వామి, వీరన్న, నర్సయ్య, వెంకటేశ్వర్లు, మంజుల రాణి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

### చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు

చెన్నారావుపేట జూన్ 6 (సూర్య మేజర్ న్యూస్): నేడు శుక్రవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు తెలిపారు. ఎంపీపీ బాదావత్ విజేందర్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. గ్రామాలలోని ఎంపిటిసిలు, కోఆప్టెడ్ సభ్యులు, సంబంధిత అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## పాఠశాలల్లో యూనిఫామ్ అమ్మితే కఠిన చర్యలు

జనగామ జూన్ 6,మేజర్ న్యూస్ సూర్య: జనగాం జిల్లాలో నడుస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సిలబస్ నిర్వహించే ఎలాంటి పాఠశాలల్లో యూనిఫారాలు,షూలు, బెల్టులు మొదలైనవాటిని అమ్మవద్దని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.గురువారం వారు జిల్లా కలక్టరేట్ కార్యాలయంలో మాట్లాడుతూ కోర్టు ఆదేశాల ప్రకారం,పాఠశాల కౌంటర్లో పుస్తకాలు/నోట్ పుస్తకాలు/స్టేషనరీ విక్రయాలు ఏవైనా ఉంటే, వాణిజ్యేతర,లాభాపేక్ష-నో-లాస్ ప్రాతిపదికన అమ్మాలని తెలిపారు. అధిక ధరలకు అమ్మవద్దని వివరించారు.అన్ని మండల విద్యా అధికారులు/ మండల నోడల్ అధికారులు ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి అమ్మకాలు చేపట్టిన పాఠశాలలపై తగు నివేదికలు అందించాలని సూచించారు.

## ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి

# పీసా కమిటీలు పనిచెయ్యాలి

### ఐటిడిఎ పీసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్

మంగపేట, జూన్ 6, సూర్య(మేజర్ న్యూస్):ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి పీసా కమిటీలు పనిచెయ్యాలని ఐటిడిఎ పీసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. గురువారం అఖినేపల్లి మల్లారం గ్రామంలో మండలంలోని 25 గ్రామ పంచాయతీలో గల 49 పీసా గ్రామ సభల అభివృద్ధికి పనిచేయాలని కోరుతూ పీసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించగా కొమురం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో గల వనరులను ఉపయోగించుకొని ఉత్తమ గ్రామాలుగా తీర్చి దిద్దుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలను గ్రామ సభల ద్వారా గిరిజనులకు దరిచేరే విధంగా పీసా కమిటీలు పనిచేయాలన్నారు. గ్రామాలలో గల కుల పెద్దలు, యువకులు, డ్వాక్రా మహిళా సంఘాల ప్రతినిధులు పీసా గ్రామ సభలు భలోపేతం





చేయుటకు కృషి చేయాలన్నారు. ప్రతీ పీసా మొబిలైజర్ వద్ద గ్రామ పంచాయతీ కి సంబందించిన సమాచారం ఉండాలన్నారు. ఏజెన్సీ గ్రామాలలో ఒక ప్రాజెక్టు కట్టాలన్నా, పీసా గ్రామ సభలను సంప్రదించాలని చట్టం లో పొందు పర్చుబడ్డదన్నారు. 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం –2006, షెడ్యూల్ ప్రాంత పాలన – రాజ్యాంగ నియమాల గురించి పీసా కమిటీలకు ఈ సందర్భంగా అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల ఉద్యమ కర్త గొప్ప వీరయ్య, పీసా కమిటీ జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాల రావు, ఆదివాసీ కుల పెద్దలు బండ్ల ముత్యపురావు, అప్పినబోయిన నర్సింహమూర్తి, మాజీ సర్పంచ్, గొప్ప చంద్రకాంత్ మరియు పూసం కార్తీక్, జోగ నరేంద్ర, తాటి విజయ్, జీగట శ్రీను, ఏటూరునాగారం ృఉఖిఆ కమిటీ అధ్యక్షులు పాయం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు

జనగామ జూన్6 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కేంద్రంలో ఆర్ ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యానారాయణ ఆద్వర్యంలో నెహ్రూ పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు.గురువారం ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన 'ఆర్ఎంపీ,పిఎంపి బతుకు భరోసా' కార్యక్రమంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.

ఈ సందర్భంగా పసునూరి సత్యానారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎంపీ,పిఎంపి లపై టిఎస్ఎంసి పేరుతో జరుగుతున్న దాడులకు నిరసనగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 6వ తేదీ నుండి 16 వ తేది వరకు నిరాహార దీక్షలు చేపడుతామని,జనగామ జిల్లా వ్యాప్తంగా సుమారు 800 వందల మంది ఆర్ఎంపీ, పిఎంపిలు ఈ ర్యాలీలో పాల్గొని రిలే నిరాహారదీక్షలో పాల్గొంటారని,మారుమూల ప్రాంతాల్లో ప్రథమ చికిత్స చేసి ప్రజల ప్రాణాలు కాపాడేది ఆర్ఎంపీ, పిఎంపిలని,ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న మాపై దాడులను వెంటనే నిలిపివేయాలని,అదేవిధంగా వెంటనే 428 జీవోను అమలు చేయాలని,ఈ నిరాహారదీక్షలు పదిరోజుల వరకు కొనసాగుతాయని,అయినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోతే తదుపరి కార్యక్రమాలు చేబడుతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ,పిఎంపి రాష్ట్ర కార్యదర్శి బాలరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటాచారి,ఆర్ఎంపీ,పిఎంపి జిల్లా ప్రధాన కార్యదర్శి మంతన రమేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ రామకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు ఎదునూరి వెంకటేష్, దినేశ్,జనగామ పట్టణ అధ్యక్షుడు చిదురాల రాజు,పాలకుర్తి మండల అధ్యక్షుడు మల్లేశం,దేవరుప్పుల మండల అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు, కొడకండ్ల మండల అధ్యక్షుడు సోమనాధమ్,బచ్చన్న పేట మండల అధ్యక్షుడు బైరగోని కనక గౌడ్,నర్మెట్ట మండల అధ్యక్షుడు భూషెట్టి శ్రీనివాస్,తరిగొప్పుల మండల అధ్యక్షుడు నిత్యానందం,రఘునాథ్ పల్లి మండల అధ్యక్షుడు లక్ష్మణ్,స్టేషన్ ఘనపూర్ బీరు గట్టయ్య,చిలుపూర్ మండల అధ్యక్షుడు పేరాల చంద్రమౌళి,,లింగాల ఘనపూర్ మండల యాదగిరి స్వామి,ఆర్ఎంపీ, పిఎంపి మండలాల ఉపాధ్యక్షులు,కార్యదర్శులు,సభ్యులు,సంఘీభావం తెలపడానికి వచ్చిన ఇతర జిల్లాల నుండి వచ్చిన ముఖ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో అపరిచిత,గుర్తు తెలియని వాహనాల వేలం పాట



మహబూబాబాద్, టౌన్, జూన్ 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న అపరాచిత మరియు గుర్తు తెలియని వాహనములు మరియు పోలీస్ వాహనములకు చెందిన టైర్లు,బ్యాటరిలు, విడి సామాగ్రి(స్క్రాప్ ఐటమ్స్) మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ మరియు విజయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో డి.సి.ఆర్.బి సీఐ సత్యనారాయణ, ఎస్. బి ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, ఏవో సువరింటెండెంట్,బి. సోములు నాయక్ ఆర్ ఐ(ఎం.టి.ఓ)సమక్షంలో గురువారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేలం పాట






వేశారని. సుమారు 50 మంది పైగా ఆసక్తిగా వేలం పాటలో పాల్గొనడం జరిగిందని ఈ వేలం పాటలో మొత్తం స్క్రాప్ 90,500/- లకు వేలం వేయడం జరిగిందని. ఈ మొత్తం సొమ్మును జిల్లా ట్రెస్సరీ లో డీడీ ద్వారా జమా చేయడం జరిగిందని అన్నారు.

# మాతృత్వం గొప్ప వరం

## జిల్లాలలోని మాతృ మరణాలపైన మెడికల్ ఆఫీసర్ లతో సమీక్షా సమావేశం



మహబూబాబాద్, టౌన్, జూన్ 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా లోని సమీకృత కార్యాలయం లో గురువారం ఐ డి ఓ సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లాలో గత సంవత్సరము ఏప్రిల్ నుండి ఈ సంవత్సరం మార్చి వరకు జిల్లాలో జరిగిన 12 మాతృ మరణాలపైన జిల్లాలలోని మెడికల్ ఆఫీసర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిది గా విచ్చేసి ఆయన మాట్లాడుతూ ప్రసూతి మరణం అనేది గర్భవతిగా ఉన్నప్పుడు లేదా గర్భం ముగిసిన 42 రోజులలోపు,తీవ్రతరం కాబడిన ఏదైనా కారణంతో మరణించిన మహిళ (లేదా బాలిక) మరణమును మాతృ మరణము అంటారని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద గాని, రెఫరల్ హెల్త్ ఫెసిలిటీ వద్ద లేదా ప్రసూతి కొరకు తీసుకొని వెలుతున్నప్పుడు మార్గా మధ్యలో గాని సంభవించే ప్రతి ప్రసూతి మరణాన్ని 24 నుండి 48 గంటలలోపు తెలియజేయాలని మరియు సమీక్షించబడాలని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ఒక గర్భిణీ తను గర్భం దరించిన వెంటనే కుటుంబ సభ్యులకు తెలియచేసి దగ్గరలోని ఆరోగ్య కార్యకర్త వద్ద నమోదు చేయుంచుకోని క్రమం తప్పకుండా డాక్టర్లతో పరీక్షుంచుకొని వారు చెప్పిన సూచనలు సలహాలు పాటించడం వలన ప్రసూతి మరణాలను నివారించవచ్చని,ప్రసూతి మరణ సమీక్ష యొక్క ముఖ్య ఉద్దేశ్యం భవిష్యత్తులో ప్రసూతి మరియు నవజాత శిశువుల అనారోగ్యం మరియు మరణాలను నివారించడానికి సురక్షితమైన మాతృత్వ సేవల నాణ్యతను మెరుగుపరచడం మరియు నాణ్యమైనప్రసూతి మరియు నవజాత ఆరోగ్య సేవలను పొందడంలో భవిష్యత్తులో లోపాలను నివారించడానికి చర్యలను గుర్తించవచ్చని ఆమె పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్రాములు మాట్లాడుతూ గర్భం మరియు ప్రసవ సమయంలో ప్రతి సంవత్సరం అర మిలియన్‌మంది మహిళలు మరణిస్తున్నారని అంచనా వేయబడిందని మరియు ప్రసవ సమయంలో జీవించి ఉన్న మరో 7+ మిలియన్ల మంది మహిళలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం తెలుస్తుందని, ప్రసూతి మరణ సమీక్ష వల్ల ఆరోగ్య సిబ్బంది, మరియు కుటుంబాలుఒక విషాదకరమైన మరియు తరచుగా నివారించదగిన మరణాలను ఏ విదంగా అరికట్ట వచ్చో నేర్చుకునే అవకాశాన్ని అందిస్తుందని ఆయన పేరుకొన్నారు. ఈ సమీక్షాసమావేశం లోడిప్యూటీ డిఎంహెచ్ఓ లు అంబరీష,డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విద్య, గూడూర్ సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్, ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ లు, మహేందర్ రెడ్డి, పురుషోత్తమ్, కేవి రాజు, గీత, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,ఎన్హెచ్ఎం డిపిఓ రుక్మొద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యదికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు



చెన్నారావుపేట జూన్ 6 (సూర్య మేజర్ న్యూస్): ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు అన్నారు. గురువారం క్లీన్ అండ్ గ్రీన్ వారోత్సవాలలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత గ్రామం సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించకుండా తిమ్మరాయిని పహాడ్, జోజిపేట నారాయణ తండా, పాపయ్యపేట, జల్లి, శంకరం తండా, కోనాపురం, బాపునగర్ , అక్కల్ చెడ తదితర గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. గుడ్డ సంచులు, జనపనార సంచుల వినియోగంపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అశోక్ కుమార్, ప్రమీల, మహేష్, మమత, నరసింహ రాములు, రాజు, మాలతి, సత్యనారాయణ, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి



గణపురం జూన్ 06 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వైనాల కొమరమ్మ (65) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఎస్ఐ మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం కొమురమ్మకు పక్షవాతం రాగా గత 5 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేదని. ఈ క్రమంలో మనస్థాపానికి గురై రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించగా వెంటనే ఆమెను కుటుంబ సభ్యులు ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు దీంతో కొమరమ్మ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు మృతురాలుకు ఆరుగురు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు మృతురాలు భర్త సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించండి

కొత్త గూడ జూన్ 06 (మేజర్ న్యూస్ (సూర్య): ప్రయివేట్ పాఠశాలల కంటే ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని ఎదుళ్లపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సంయుక్తంగా బుధవారం రోజున బడిబాట ర్యాలీ నిర్వహించారు. బడిబాట తొలి రోజు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, తల్లిదండ్రుల సహకారంతో పిల్లలను నమోదు చేయు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ,ప్రధానోపాధ్యాయులు, గుమ్మడిలక్ష్మీనారా యణ, కార్యదర్శి గంప రమేష్, పోర్ల సారమల్లు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు దాసరి స్వప్న, పోర్ల ఉమ, ఉపాధ్యాయులు మస్తాన్, మల్కం వీరస్వామి, వెంకటేశ్వర్లు, శంకరయ్య, నారాయణ, సుజాత, సుభాష్, అంగన్వాడీ టీచర్ చంద్రకళ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖులు

మహబూబాబాద్, టౌన్, జూన్ 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినకపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపగా సీఎం గెలిచిన పోరిక బలరాం నాయక్ కు, ఎమ్మెల్యేలకి అభినందలు తెలిపారు.





# గ్రూప్ 1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేయండి

**అభ్యర్థులు 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్ జూన్ 6,మేజర్ న్యూస్ సూర్య :ఈ నెల 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 9 వ తేదీన నిర్వహించే టిజిపిఎస్సి, గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్స్, అబ్సర్వర్లు, ఇన్విజిలేటర్స్, ఛీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి, గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పాటించాల్సిన నియమ, నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గ్రూప్ 1 పరీక్ష అత్యంత కీలకమైన పరీక్ష అని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా





ఎలాంటి చిన్న తప్పుకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరీక్షను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4394 మంది అభ్యర్థులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 9వ తేదీ ఉదయం 10:30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని అభ్యర్థులు ఉదయం 9 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని అన్నారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్లు, డిజిటల్ వాచ్ లు, పేజర్లు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించి పరీక్ష కేంద్రానికి రావాలని నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అభ్యర్థులు ఒక రోజు ముందే అంటే 8వ తేదీన పరీక్షాకేంద్రాన్ని పరిశీలించుకోవాలని, దానివల్ల 9వ తేదీన నిర్ణీత సమయానికి అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పరీక్షా సాఫీగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. దివ్యాంగులైన అభ్యర్థులకు టీజీపీఎస్సీ నిబంధనల ప్రకారం 50 నిమిషాలు ఎక్కువ గడువు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రీజియనల్ కో ఆర్డినేటర్ శ్యాం సుందర్, వర్టికల్ డిఎస్పి నారాయణ, ఏవో మహేష్ బాబు, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెట్లు, అబ్జర్వర్లు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**గీసుగొండ జెడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం పట్టాభి రామ్**



గీసుగొండ జూన్ 6, మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం గీసుగొండ హైస్కూల్ , ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో మొదటిరోజు నిర్వహించారు.ఈనెల 6 నుంచి 19 వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు ఏర్పాటు చేసింది . ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రధానోపాధ్యాయుడు పట్టాభి రామ్ తెలిపారు.ఇందులో భాగంగా గీసుగొండ మండలం కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడిబాటలో బాగంగా ఉపాధ్యాయుల బృందం గ్రామంలోని ప్రతి వీధి వీధికి తిరిగి 1వ తరగతి నుండి పదవ తరగతిలో చేరే విద్యార్థిని విద్యార్థులను కలిసి వారి వివరాలను నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం మొదలగు సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేసి,విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యచరణ చేస్తున్నామని అన్నారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నారని,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనం దిస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పట్టాభిరామ్, ఉపాధ్యాయులు జోష్ణ ప్రభ,విట్టోభ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,రవీందర్ ఉషారాణి,విజయలక్ష్మి పాల్గొన్నారు.

---

# బాడుగకు కాడెడ్లు



వెంకటాపురం నూగూరు జూన్ ఆరు సూర్య మేజర్ న్యూస్: వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు.

యాంత్రికీకరణ పెరిగిన నేపథ్యంలో కొంతకాలంగా మొదటి దుక్కులను మొత్తం రైతులు ట్రాక్టర్ల సాయంతోనే పూర్తి చేస్తున్నారు. అచ్చు దున్నడం మొదలు అంతరపాట్లు చేసే సమయంలో మాత్రమే ఎద్దుల అవసరం ఉంటుంది. గ్రామాల్లో ఎద్దుల పోషణకు అయ్యే ఖర్చు, ప్రత్యేకంగా ఓ మనిషిని కేటాయించే పరిస్థితి లేక చాలామంది విక్రయించారు. పెద్ద రైతుల వద్ద మాత్రమే ఎడ్లు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో మలుగు జిల్లా వెంకటాపురం మండలంలో అద్దె అరకలను వినియోగించే పరిస్థితి ఏటా పెరుగుతోంది .మారుమూల గ్రామాల్లో నాలుగైదు జతల ఎడ్లు ఉన్న పెద్ద రైతులు వాటిని పోషించలేక కిరాయిలకు ఇస్తున్నారు. ఇదే సమయంలో చిన్న, సన్నకారు రైతులు సొంతంగా ఎడ్లను కొనుగోలు చేసే స్థోమత లేక వీటిని బాడుగకు తీసుకొస్తున్నారు. ఖరీఫ్ ప్రారంభమైన నేపథ్యంలో జత ఎడ్లకు రూ.18 నుంచి రూ.20 వేల వరకు వెచ్చించి పెద్ద రైతుల నుంచి అద్దెకు తీసుకుంటున్నారు. మైదాన ప్రాంతంలో అద్దె మొత్తం కొంత అధికంగా ఉంటోంది. ఎడ్లను డిసెంబరు వరకూ తమ వద్దే ఉంచుకుంటున్నారు. ఆ సమయంలో ఎద్దుల సంరక్షణ బాధ్యత కూడా బాడుగకు తీసుకునే రైతుదే. వాటిని ఎలా తీసుకు న్నారో.. పనులు పూర్తయ్యాక అలానే అప్పగించేలా ఒప్పందం చేసుకుంటు న్నారు. అద్దెకు తీసుకున్న ఎడ్లతోనే తమకున్న నాలుగైదు ఎకరాలతోపాటు ఏమాత్రం అరకలు లేకుండా వ్యవసాయం చేస్తున్న రైతులకు కిరాయిలకు వెళ్తున్నారు. మండలం వ్యాప్తంగా కొన్నేళ్లుగా బాడుగ పద్ధతి చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గిస్తుండగా, పెద్ద రైతులకు పోషణ ఖర్చులు చేతికందుతున్నాయి. పశు సంపద కబేళాకు పంపకుండా వెసులుబాటు కలుగుతోంది. మొత్తంగా బాడుగ ఎడ్ల సీజన్ జోరుగా నడుస్తోంది.

# బడిబాట ప్రారంభోత్సవం



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### మహబూబాద్ డిఈవో రామారావు

తొర్రూర్ జూన్6 (సూర్య ): మండలంలోని అమ్మాపురం జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో డిఈవో రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని,వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు స్కాలర్షిప్ సౌకర్యం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు నవంబర్ నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని,మానసిక శారీరక వికాసానికి క్రీడలు,సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తామని అన్నారు.ఉచిత పౌష్టికాహారం,మధ్యాహ్నభోజనం, వారానికి మూడుసార్లు రాగిజావ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని డిఈఓ రామారావు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంక టేశ్వర్లు, ఉపాధ్యాయులు వీరన్న,మంజుల,రజా బేగం,సంగీత, సరిత, నాగమల్లయ్య, తస్లీమ్ ,కళ్యాణి,నాగరాజు,లక్ష్మయ్య పాల్గొన్నారు

## నియోజకవర్గం ఓటరు మహాశయులకు ధన్యవాదములు

### నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు



ఖానాపూర్ జూన్ 06,మేజర్ సూర్య న్యూస్ : జూన్ 4 వ తేదీన వెలువడిన పార్లమెంట్ ఎన్నికల్లో నర్సంపేట ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి నర్సంపేట నియోజకవర్గం లో ఉన్నటువంటి 6 మండలాలతో పాటు నర్సంపేట పట్టణంతో సహా 283 బూతుల్లో అత్యధికంగా 55111ఓట్ల రికార్డ్ స్థాయిలో మెజారిటీ ఇచ్చిన నర్సంపేట నియోజకవర్గం ఓటరు మహాశయులకు కాంగ్రెస్ పార్టీ పైన ఉన్నటువంటి నమ్మకం తో విశ్వాసం తో నూటికి నూరు శాతం ఓటు వేసిన అన్నివర్గాల ప్రజలకు ఈయొక్క ఎన్నికల్లో బాధ్యత గా గెలుపే లక్ష్యంగా అను నిత్యం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ, అనుబంధ కమిటీ ల నాయకులకు కార్యకర్తలకు మరియు ఎలక్ట్రానిక్. ప్రింట్ మీడియా మిత్రులకు పేరు పేరున కృతజ్ఞతలు ధన్యవాదములు తెలుపుచున్నాము. అని నర్సంపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీంద్రరావు ఒక ప్రకటన లో తెలిపారు.



పెదవంగర జూన్06 సూర్య మేజర్ న్యూస్: మండలంలోని అవతాపురం గ్రామంలోని పాఠశాలలో ఈరోజు విద్యాధికారి రామారావు పాఠశాల ప్రారంభించారు మొదటగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను మహిళా సమైక్య సభ్యులు అందరూ కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు పిల్లలు ఇండ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాల లభించే సౌకర్యాలు నాణ్యమైన విద్యను గూర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో నమోదు చేయనున్నట్లు ప్రేరేపించారు గ్రామం కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి బడిబాట ప్రతిజ్ఞ చేయించారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు తల్లిదండ్రులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు తదనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులు నోడల్ అధికారి పి కళాధర్ గిరి మరియు మహిళా సంఘాలు ఐకెపి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాల యొక్క విశిష్టతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాల అడ్మిషన్ చేయించుటకు తమ వంతు బాధ్యత అని చెప్పినారు పాఠశాల బడిబాట పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి రాము పల్లె వైద్యాధికారి సబితా రాణి ఏ పి ఎం రమణ చారి పిఎస్ హెచ్ఎం ఇంద్రసేనారెడ్డి సంతోష్ అనిత యాకయ్య పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ కుమార్ శ్రీను నరసింహారావు వెంకటేశ్వర్లు రహీం శ్రీనివాస్ గోవర్ధన్ చిరంజీవి రజిత పంచాయితీ కార్యదర్శి తాజుద్దీన్ పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో భారీ రైలు దోపిడి

జనగాం జూన్ 6 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నష్కల్, పెండియాల్ గ్రామాల మధ్యలో నాగర్సోల్ నుండి నర్సాపూర్ వెళ్తున్న ఎక్స్ ప్రెస్ లో అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ రైలు దోపిడి జరిగినట్లు స్థానికులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ సుమారు 20 తులాలకు పైగా బంగారం (చైన్ స్నాచింగ్) జరిగినట్లుసమాచారం అందుకున్న కాజీపేట రైల్వే పోలీసులు మరియు స్టేషన్ ఘనపూర్ ఏసిపి భీమ్ శర్మ, తదితరులు సంఘటన స్థలానికి అర్ధరాత్రి చేరుకొని విచారణ చేసినట్లు వివరించారు.ఈ తరహా రైలు దోపిడీ జనగాం జిల్లా లో జరగడంతో అధికారులు రంగంలోకి దిగి విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# తాటి చెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేయాలి

### మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

నర్సంపేట జూన్ 06 మేజర్ న్యూస్ (సూర్య ): దుగ్గొండి మండలంలోని పొనకల్ గ్రామంలో అక్రమంగా తాటి చెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట ఆబ్కారి సిఐ నరేష్ రెడ్డి కి మోకుదెబ్బ ఆధ్వర్యంలో గురువారం ఫిర్యాదు చేశారు.అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులాలలో గౌడ కులస్తుల వృత్తి అత్యంతప్రమాదకరమైనదని, నిరంతరం చస్తూ బతుకుతున్న గౌడ వృత్తి సంబందించిన తాటి, ఈత చెట్లను అభివృద్ధి పేరుతో, రోడ్డు వెడల్పు, చెరువు కట్టల మరమ్మత్తుతో విచ్చలవిడిగా నరికి వేస్తున్నారని, దీనికి తోడు గ్రామీణ ప్రాంతంలో ఇష్టారాజ్యాంగ ప్రభుత్వం బెల్టు షాపులకు అనుమతులు ఇవ్వడం వల్ల గౌడ్ లకు కల్లు అమ్ముకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయం లోనే పాలకులకు గౌడ కులస్తులు గుర్తుకు వస్తారని, అనంతరం మరచిపోతున్నారన్నారు.తాటి చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిచో పెద్ద ఎత్తున గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గుండెబోయిన కోటి గౌడ్ , దుగ్గొండి మండలం



అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్,ఎంపిటీసీ బండి జగన్నాధం గౌడ్,గౌడ సంఘం సీనియర్ నాయకులు బొమ్మగాని సదానందం గౌడ్, పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పిల్లల సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బండి రాజయ్య గౌడ్, బొట్టు పెద్ద మనిషి బొమ్మగాని రవీందర్ గౌడ్,బొమ్మగాని రాజయ్య గౌడ్ మాజీ అధ్యక్షులు ,కార్యదర్శి బొమ్మగాని సుధాకర్ గౌడ్, డైరెక్టర్ లు గాజర్ల బుచ్చయ్య గౌడ్,బురగాని సుమన్ గౌడ్, బొమ్మగాని సారంగపాణి గౌడ్, బండి గవాస్కర్ గౌడ్, మడిపెల్లి వినయ్ గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు గౌడ్ లు పాల్గొన్నారు.

## జల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం...!



చెన్నారావుపేట జూన్ 6 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2000-01వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో గడిపిన క్షణాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. పూర్వ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ , దస్సింగ్, వీరయ్య చౌదరి, సోమేశ్వర్, సంజీవ్ కుమార్, నిరంజన్, ఆనందమోహన్, నసిరుద్దీన్ లు హాజరయ్యా రు. పూర్వ విద్యార్థులు గ్రూప్ అడ్మిన్ బండి అశోక్, కేతిడి సునీత, మధు, ముస్కు రాజు, చిప్ప సందీప్, ముస్కు నర్సయ్య, కూస రాజ్ కుమార్, పెంతల నరేందర్, మేడిద లక్ష్మణ్, రూపిక హేమంత్ కుమార్, కూస రవీందర్, వడ్డె రవి, బోడ బాలు, జరుపుల యాకన్న, ధారావత్ ఈర్య, బోడ విజేందర్, ఎండి. రాజా, ఎండి. రఫిక్ పాష, అనుముల మహేందర్, మంచాల శారద, గరిగ సునీత, కూస రమ, చిలుపూరి రజిత, బండారి లలిత, పాల్గొన్నారు.

### డి.ఎస్.పి రూపొందించిన చిత్రాన్ని రాష్ట్ర చిహ్నంగా గుర్తించాలి

### డి.ఎస్.పి మండల అధ్యక్షులు మైదం రవి



ఆత్మకూరు జూన్ 06, (సూర్య న్యూస్): ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన రాష్ట్ర అధికారిక చిహ్నం చిత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు ఈ సందర్భంగా మైదం రవి మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ ' దాని నుండి డాక్టరేట్ పట్టాను తీసుకున్న తీసుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటం అన్నగారిన వర్గాలహక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న' సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ వీర వనితలు సమ్మక్క సారలమ్మలచిత్రాలను ఇందులో రూపొందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ డి.ఎస్.పి రూపొందించిన చిహ్నాన్ని ఆమోదించాలని తెలంగాణ అంతటికి న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే వలీ పాషా. తాజ్ నేమత్ వజీర్, అప్రోచ్ కరీంలు పాల్గొన్నారు.

## వర్ష భీభత్సం.... పలు చోట్ల పడిన పిడుగులు



మంగపేట, జూన్ 6, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మం గపేట మండలంలో వర్షం భీభత్సం సృష్టించింది. గురువారం రాత్రి సు మారు 7 గంటలకు ఉరుములు, మెరుపులతో ప్రారంభమైన వర్షం నాన్ స్టాప్ గా గంట పాటు దంచికొట్టింది. మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపురం గ్రామంలో తాటి చెట్టు మీద పిడుగు పడి మంటలు చెలరేగాయి. చుట్టూ పూరి గుడిశలు ఉండటంతో అక్కడి ప్రజలు బాయాందోళను గురి అయ్యారు. ఈ క్రమంలో వర్షం పెరగడంతో మంటలు ఆరిపోగా పెను ప్రమాదం తప్పింది.

# గ్రామీణ వైద్యులపై దాడులను ఆపాలి

## జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ

గణపురం జూన్ 06 మేజర్ న్యూస్ సూర్య:గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్న ఆర్ఎంపి. పిఎంపి. గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని ఆర్ఎంపి. పిఎంపి. వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ చాగర్తి. లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఆర్ఎంపి సంఘం మండల అధ్యక్షుడు నడిగొట్టి రాములు. అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్.ఎం.పి. పిఎంపి. వ్యవస్థ ఇప్పుడు పుట్టలేదని ఈ విషయాన్ని ఐఎంఏ. ఎన్ఎంసి. వైద్యులు తెలుసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నామన్నారు. అలాంటి ఆర్ఎంపి పిఎంపీలను దెబ్బ తీసేందుకు ఐఎంఏ. ఎన్ఎంసి. వైద్యులు ఏకమై తమపై దాడులు చేస్తున్నారన్నారు. తమపై దాడులు చేస్తున్న డాక్టర్ల తల్లిదండ్రులు కూడా ఆర్ఎంపీ పీఎంపి డాక్టర్ల తో వైద్య సేవలు చేసుకున్న వారే అన్నారు. అది మరిచిపోయి ఆర్ఎంపీలపై దాడులు చేయడం సరి కాదన్నారు. చిన్న పల్లెటూరులో గ్రామస్తులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేస్తున్నామని దీంతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు తమపై దాడులు చేయడం వల్ల తమ పొట్టలు కొట్టే



వారవుతారని అన్నారు తమకు ఐఎంఏ ఎన్ఎంసి వైద్యులు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు అలాంటిది తమపై దాడులు చేయడం సరికాదన్నారు ఇప్పటికైనా దాడులు నిలిపివేసి వైద్య సేవలు చేసుకునే విధంగా చూడాలన్నారు తమ పొట్ట మీద కొట్టొద్దని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విద్యాసాగర్ కూతురు రమణ దౌడు రమేష్ ధనంజయ అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



గణపురం జూన్ 06 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొనిబడి ఈడు పిల్లలను ప్రభుత్వ

### బడీ ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి

పాఠశాలల్లో చదివించాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం పొంది తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలన్నారు.

ప్రభుత్వం మన ఊరు మనబడి అనే కార్యక్రమం కిందపాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించిందన్నారు సీఎం బ్రేక్ ఫాస్ట్ రాగిజావ, మధ్యాహ్న భోజనం పథకం,వారానికి మూడు గుడ్లు, పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాంలు మొదలైన సౌకర్యాలు కల్పించారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందుకూరి నరసింహమూర్తి,రాచకొండ భాస్కర్,దాసరి చంద్రమౌళి, మడిపోజు శ్రీదేవి , పరికి కోమల ,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దూడపాక రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలు



### 60 కిలోల భారీ కేకుతో కొత్తగూడ లో జన్మదిన వేడుకను నిర్వహించిన మాజీ ములుగు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సల్మాన్ పాషా

కొత్తగూడ, జూన్,06 (మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పొరిక బలరాం నాయక్ జన్మ దిన వేడుకలు కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు షేక్ సల్మాన్ పాషా అధ్యర్యం నిర్వహించిన ఈ జన్మ దిన వేడుకలకు ఎంపీ బలరాం నాయక్ 60వ పుట్టిన సంవత్సరాన్ని,పురస్కరించుకుని 60కేజీల భారీ కేక్ ను స్థానిక కార్యకర్తల నడుమకేక్ కట్ చేయడంజరిగింది. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ,మరియు ఎంపీ బలరాం నాయక్ లా సారథ్యం లో కొత్తగుడ ,గంగారం మండల లో అభివృద్ధి సాధ్యపడుతుందని,గిరిజన ,మారుమూల ప్రాంతాల అభివృద్ధి ,మౌలిక సదుపాయాలు కల్పించబడు తాయని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజం సారంగం,జిల్లా ఏస్టి సెల్ నాయకులు బోడ ఈరియా, కొత్తగూడ టు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సిద్ధబోయిన రాధా బిక్షం, కొత్తగూడ టౌన్ ప్రెసిడెంట్ గుమ్మడి సమ్మయ్య, కొత్తగూడ ఎంపీటీసీ హలావత్ సాలుకి సురేష్, కొత్తగూడ 2 ఎంపిటిసి బుర్క పుష్పలత నరేందర్, బుర్కా యాదగిరి, వెల్దండి వేణు, కట్రోజ్ బిక్షపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, చొప్పరి కుమార్, బొల్లం ఐలయ్య, సిరిగిరి సురేష్ , గూగులోత్ సాంబయ్య, ఇమ్రాన్,సొలం వెంకన్న,అజ్మత్,ప్రవీణ్,భూక్యా సురేష్,సందీప్,తదితరులు పాల్గొన్నారు.